


చల్లా సుబ్రహ్మణ్యం

# ఆవాహన

**"బావుంది... చాలా బావుంది."**

విస్కీ చప్పరిస్తూ అన్నాడు కాళి.

శివానీ నవ్వింది. అతని చేతిలో గ్లాసు అందుకుని లైటు వేపు ఎత్తి గ్లాసును చూసింది విస్కీ ఎర్రగా మెరుస్తోంది.

"అంత బావుందా?" అంది.

**ఝడుపు కథల పోటీలో రెండవ బహుమతి**



''కావాలంటే టేస్ట్ చేయి.'' అన్నాడు కాళి. ఆమె అతనికి గ్లాసు అందించి— టీపాయ్ మీదున్న తన గ్లాసు అందుకుంది.

''నా రక్తం నేను తాగితే రుచేముంటుంది?'' అంది నవ్వుతూ. ఆమె భావం అర్థం చేసుకున్న వాడిలా కాళి టీపాయ్ మీదున్న కత్తి అందుకుని ఎడమచేయి బొటనవేలు కోసుకోబోతుండగా— ఆమె అతని చేయి పట్టుకుని వారించి...

''ఆ రక్తం కాదు నాక్కావాల్సింది'' అంది.

అతనామెకు కత్తి అందించాడు. శివానీ కత్తి తీసుకుని దాని షార్ప్‌నెస్‌ను ఓసారి చూపుడువేలితో తడిమి పరీక్షించి లేచి నిల్చుంది. కాళీ చూస్తున్నాడామెను. తెలుపు మీద ఎర్రటి చుక్కలున్న సీత్రూ నైటీలో... కత్తిలా మెరుస్తోందామె. ప్రతి వంపూ— షార్ప్‌గా... పులి పంజాలోని వేగాన్ని నింపుకుని— షార్క్‌లా అమితవేగంతో కదులుతున్నట్టనిపిస్తోందతనికి...

శివాని అతని దగ్గరకొచ్చి అతని షర్ట్ బటన్స్ తీసింది. తెల్లగా బలంగా విశాలమైన ఛాతీ... ఓ క్షణం ఆలోచించి ఎడమవేపు కత్తిని రాస్తూ... ఓచోట కసుక్కున గుచ్చింది.

''ఫెంటాస్టిక్'' పెద్దగా నవ్వుతూ అన్నాడు కాళి.

ఆమె తన విస్కీగ్లాసు అందుకుని అతని ఛాతీకానించింది. బొట్లు బొట్లుగా కారుతున్న రక్తం... విస్కీలో చిక్కగా కలిసిపోతోంది. రక్తం ఆగాక అతని కెదురుగా సోఫాలో కూర్చుని కత్తితో కలిపి... విస్కీ ఎర్రగా మారాక సిప్ చేసి...

''మార్వెలెస్... నీ రక్తం ఇంత రుచిగా

## పొందిన కథ

కళ జీవితాన్ని అనుసరిస్తుంది.

జీవితం—కళ కలగలిస్తే ఓ అద్భుతమైన అనుభవానికి దారితీస్తుంది.

కళ మంచి—చెడుల కలయికని అద్దంలో ప్రతిబింబంలా ప్రతి ఫలింపచేస్తుంది

కళాకారులు (రచయితలు, నటీనటులు, దర్శకులు, చిత్రకారులు ఎవరైనా సరే) కళతో మమేకం కాకపోతే ఆ రంగంలో నిష్ణాతులు కాలేరు. కానీ అది ఉత్తమాభిరుచిని ప్రతిబింబిస్తే ఆ కళాకారులు ఉన్నతులవుతారు. కానీ ఆ 'ఐడెంటిఫికేషన్' చెడువల్లనే వుంటే వాళ్ళేమవుతారు? ఓ 'లిండా బ్లెయర్స్' అవుతారు.

రక్తాన్ని చిమ్మడం, కనుగుడ్లు అవిరై పోవడం, దయ్యం ఆవహించి చేయించిన వికార చేష్టలు 'ఎగ్జార్సిస్ట్' కథానాయిక అద్భుతంగా, అత్యంత సహజంగా నటించింది. ఆ పాప అభినయాన్ని యావత్ ప్రపంచం ప్రశంసలతో ముంచెత్తింది. విపరీతంగా ఆమెకి బ్రహ్మరథం పట్టింది. అదే లిండా బ్లెయర్ జీవితాన్ని ఛిన్నాభిన్నం చేసింది. తనని దయ్యం ఆవహించిందనే భ్రమతో పడిపోయిందా పాప.

ఆ పసిపిల్ల మానసికస్థితిని ఆసరాగా చేసుకుని పైశాచికత్వం నిండిన మనుషులు ఆమెని ఆటబొమ్మలా వాడుకున్నారు. తమ పర్వెర్షన్స్ కోసం ఆమెని 'పర్వెర్ట్'గా తయారు చేశారు. 'ప్రాణమున్న బంగారు బొమ్మ'ని 'చేతబడి—దయ్యాల బొమ్మ'గా మార్చేశారు.

ఎక్కడో చదివిన ఈ విషాద వాస్తవమే ఈ కథకి ప్రేరణ.

'ఎగ్జార్సిస్ట్' సినిమాలూ— కథలూ— కళారూపాలూ వస్తే రావచ్చుగానీ ఎగ్జార్సిస్ట్‌లలా మనుషులు తయారు కాకూడదనీ — ఒకవేళ అయితే ఆ స్థితి ఎంత భయంకరంగా వుంటుందో తెలియజేయాలన్నదే నా ఉద్దేశ్యం

మీ

—చల్లా సుబ్రహ్మణ్యం

ఉంటుందని తెలీదునాకు..." అంది పరవశంగా.

అతను గ్లాసు ఖాళీ చేసి— విస్కీ మరో పెగ్ ఫిక్స్ చేసుకుని గ్లాసు ఆమెకిచ్చాడు.

ఆమె అతన్ని చూసి నవ్వింది.

అతను లేచి— ఆమె కెదురుగా నిల్చుని కాస్తవంగి ఆమె క్రింది పెదవిని కసుక్కున కొరికాడు. చిన్నగ రక్తం చిమ్మింది.

ఆమె తలను వెనక్కి వాల్చి హాయిగా నవ్వుతోంది.

గ్లాసును పెదవికానిస్తుండగా— అతను అసహనంగా కదిలాడు. ఆమె చేతిని పక్కకు తప్పించి ఆమె క్రింది పెదవిని తన రెండు పెదవుల మధ్య బంధించి పీల్చసాగాడు.

ఆమె పరవశంతో మూలుగుతోంది.

అతనామెను వదిలేశాడు.

వెనక్కువాలి కూర్చున్న ఆమెను ఉత్సుకతతో చూస్తున్నాడు.

నైట్ హాక్స్ విడివడి...

బలంగా...స్థిరంగా...గుండ్రంగా... రెండు యవ్వన సమాధులను తనలో నింపుకున్నట్టు పొంగుతూ...

మళ్ళీ వంగి— రక్తంతో తడిసి ఎర్రగా మెరుస్తున్న ఆమె పెదవుల్ని కొరికి— పీల్చాడు. ఆమె అతని వీపును ఆప్యాయంగా రాస్తూ... అతనికి సహకరిస్తోంది...

అతను లేచి—సోఫాలో ఆమెకెదురుగా కూర్చున్నాడు.

ఓ గుడ్లగూబ భయంకరంగా అరుస్తూ ఆమె భుజంమీద వాలింది.

ఆమె దాన్ని ఆప్యాయంగా నిమురుతూ పక్కకు చూసింది. బొమ్మజెముడున్న కుండీకి బ్లాక్‌కోబ్రా చుట్టుకుని మెరిసే కళ్ళతో ఆమెను చూసి నాలుక చాపింది.

శివానీ నవ్వింది.

"గాడ్—ఎంత అద్భుతమైన పరిమళం" అన్నాడు కాళీ.

ఆమె అతనివేపు చూసింది. ఆ భవనానికి కొంచెం దూరంలో ఉన్న శ్మశానంలో శవాన్ని కాలుస్తున్నారు ఇద్దరు వ్యక్తులు. ఆ పొగ బాల్కనీ అంతా వ్యాపిస్తోంది. ఆ బాల్కనీ కింద నల్లని మెర్సిడిస్ కారు కొండ చిలువలా మెరుస్తోంది.

అతను వాచీ చూసుకున్నాడు.

పన్నెండుకింకా అయిదు నిముషాలుంది.

కృష్ణపక్షపు చీకటి భయంకరంగా ఉంది. భవనం ఆవరణలో ఉన్న చెట్లు గాలికి పిశాచాల్లా తలలూపుతున్నాయి.

"ఇంకా రాలేదేం?" శివానీని చూస్తూ అడిగాడు కాళి.

"వస్తుంది...రెడీ అవ్వాలిగా?"

"భయపడిందేమో..." అన్నాడు.

"పోనీ— వెళ్ళి చూసిరానా?" అంది.

"వద్దు... వస్తుందిలే..." అన్నాడు.

బ్లాక్ కోబ్రా సోఫా అంచుమీదనుంచి పాకుతూ ఆమె కంఠాన్ని పెనవేసి... ఆమె గుండెల మీద తలాన్చి...

శివానీ బ్లాక్ కోబ్రాని ఆప్యాయంగా నిమరసాగింది.

అదే బిల్డింగ్‌లో ఉన్న ఓ బెడ్‌రూంలో—

డ్రెస్సింగ్ టేబుల్ ముందు కూర్చుంది మధుమతి.

ఆమె మనస్సు గాలిలో తేలిపోతోంది. ఇంతకాలం తను ఎదురుచూసిన అవకాశం వచ్చింది. ఇక తన జీవితం పూలపాన్పు కాబోతోంది. ఈ రోజుతో తన భవిష్యత్తు బంగారుబాట కాబోతోంది.

విరబోసిన జుట్టును మునివేళ్ళతో సవరించుకుంటూ... దువ్వెన తీసుకుని అద్దంలో చూసుకుంటూ... గర్వంగా నవ్వుకుంది.

తనకేం తక్కువ— అద్భుతమైన సౌందర్యం తనది.

తల దువ్వుకోసాగింది మధుమతి. త్వరగా రెడీ అయిపోవాలి. ఇప్పటికే ఆలస్యం అయింది. వేగంగా తలదువ్వుకుంటూ... అద్దంలోకి చూసింది. ఆమె కళ్ళు భయంతో పెద్దవయ్యాయి. తను చూస్తోంది కలో నిజమో అర్థంకాలేదామెకు. ఎదురుగా అద్దంలో— తన ప్రతిరూపం— అలానే జుట్టు విరబోసుకుని— తననే— తీక్షణంగా— చూస్తోంది. మధుమతి చేతిలో దువ్వెన చూసుకుంది. మరోసారి తలలో దువ్వెన పెట్టి దువ్వుకుంది.

కానీ అద్దంలో ప్రతిరూపం మాత్రం తలదువ్వుకోవటం లేదు. తననే... తన గుండెను గాలంవేసి లాగుతున్నట్టు... చాలా భయంకరంగా చూస్తోంది. మధుమతి చేతిలో దువ్వెన జారిపడిపోయింది. తన ప్రతిరూపాన్ని చూసుకునే ధైర్యం లేక ఛివాలున లేచి నిల్చుని ఎదురుగా చూసి... అలాగే స్థాణువై నిల్చుండిపోయింది.




## పెద్దమనసు

విజయం గొప్ప ఆనందాన్ని తెచ్చిపెట్టింది. కానీ గోవిందాకి పెద్ద మనస్సుని కూడా ఇచ్చింది. అతను యాక్ట్ చేసిన 'దులారా' హిట్టవ్వటంతో అతని ఆనందానికి హద్దులేకుండాపోయింది. ఆ సినిమా కోసం మరో ఎక్స్‌ట్రా పాటని రాయించి తనే పాడి, డ్యాన్స్ చేసి, సినిమాలో చేర్పించాడు. ఇందుకయిన ఖర్చంతా తనే భరించాడు. 'ప్రొడ్యూసర్‌కి ఒక చిన్న గిఫ్ట్' అంటున్నాడు దొడ్డ మనస్సుతో!

మన హీరోలు కూడా ఇలా చేస్తే ఎంత బావుణ్ణు—

—జెమిని



గదిలో గోడకున్న ట్యూబ్‌లైట్‌ను చూస్తోందామె.

ఆమె చూస్తుండగానే ట్యూబ్‌లైట్ రెండు చివర్లనుంచి— ఎవరో వేగంగా రక్తం నింపుతున్నట్టు... క్షణాల్లో ట్యూబులైటు ఎ(్రగా మారి... అప్పటివరకూ తెల్లటి కాంతితో (్రకాశించిన ఆగది... ఎ(్రగా... చిక్కటి రక్తపు రంగులో మారిపోయి—

పరిసరంతా ఎ(్రగా... భయంకరంగా కనిపిస్తూ...

భయంతో కళ్ళు మూసుకుంది మధుమతి. ఆమె శరీరం చెమటతో తడిసిపోతూ— ఆమె చేతులూ— పెదవులు సన్నగా వణుకుతున్నాయి బా(్రూం తలుపు చప్పుడైంది. ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది మధుమతి.

అంతే భయంతో కెవ్వున కేకవేసింది.

ఆరు నెలల(్రకితం... కట్నం బకాయి తేలేదని భర్త— కిరోసిన్‌పోసి కాల్చి చంపిన తన స్నేహితురాలు కళ్యాణి... ముఖం కడుక్కుని... పైట కొంగుతో ముఖం తుడుచుకుంటూ తనను చూసి నవ్వింది.

ఇది...ఇది... ఎ..లా..సా..ధ్యం... భయంకరంగా కాలిపోయి చూడటానికి భీభత్సంగా ఉన్న కళ్యాణి శవాన్ని తను చూసింది. ఆ కళ్యాణి... ఇప్పుడిలా.... చాలా (్రఫెష్‌గా...

"ఏంటే ఆలోచిస్తున్నావ్... సినిమాకు వెళ్దాం అన్నావుగా... ఇంకా అలానే నిల్చున్నావ్. రెడీ అవు... టైమైపోతోంది..." అంటూ (్రడెస్సింగ్ టేబుల్ ముందు కూర్చుని తలదువ్వుకోసాగింది.

ఆమె రేపు చనిపోతుందనగా— ఆ రా(్రతి ఇద్దరూ కలిసి ఫస్ట్‌షోకి వెళ్దాం అనుకున్నారు. కానీ ఇంతలో— ఆమె భర్త ఊరునుంచి రావటంతో ఆ (్రపో(్రగాం కాన్సిలై— తను ఇంటికొచ్చేసింది. కళ్యాణిని తను చూడటం అదే ఆఖరిసారి. మధుమతి గుండె చప్పుడు ఆమెకు స్పష్టంగా వినిపిస్తుంటే... భయంగా కళ్యాణిని చూసింది. అదే చీర... అదే జాకెట్ ఆరోజు కట్టుకున్న చీర—తలలో మల్లెపూలు...

"ఏంటే మొద్దూ... బయల్దేరు... అలా దయ్యాన్ని చూస్తున్నట్టు చూస్తావేం— టైమైపోతోంది." కోపంగా తననే చూస్తూ అంటున్న కళ్యాణి...

మధుమతి చూస్తుండగానే... ఆమె ముఖం కాలిపోతున్నట్టు... పొగలొస్తూ మంటలు రేగుతూ... అగ్నికీలల మధ్య వికృతంగా నవ్వుతూ...తనవేపు నడుస్తూ...

ఆర్తనాదం చేసే శక్తి కూడా లేనట్టు... ఊపిరి వదలటం మర్చిపోయినదానిలా... భయంతో శరీరం గడ్డకడుతుంటే... కళ్ళు మూసుకుంది మధుమతి. నవ్వు ఆగిపోయింది. భయంకరమైన నిశ్శబ్దం... కళ్ళు మూసుకున్నందుకు చీకటి... ఆ చీకటినీ... నిశ్శబ్దాన్నీ భరించలేని దానిలా కళ్ళు తెరిచింది మధుమతి... గదంతా నిశ్శబ్దంగా ఉంది. చల్లగా ఉంది. చావులాంటి చల్లదనం... సమాధిలోని నిశ్శబ్దం... అద్దంవేపు చూసింది. తన (్రపతిరూపం వికృతంగా నవ్వుతూ తననుచూసి రెండు చేతులూ చాపుతోంది.

"నో..." భయంతో అరుస్తూ టేబుల్‌మీదున్న పేపర్‌వెయిట్ అందుకుని అద్దంమీదకు విసిరింది. అద్దం పగిలి ముక్కలు కాలేదు.

మధ్యలో గుం(్రడగా పగిలింది. అదికాదు ఆమెను ఆశ్చర్యపరుస్తోంది. ఆ పగిలిన ఖాళీలోంచి చిక్కటి రక్తం... ధారగా అద్దం మీద (్రసవిస్తోంది.

"అ...మ్మా..." భయంతో అరవాలనుకుని.. అరవలేక... తలతిప్పుకుంది.

అక్కడ ఎదురుగా టేబుల్‌మీద కళ్ళజోడు.... ఆశ్చర్యంగా... భయంగా చూస్తోంది మధుమతి. అప్పటివరకూ మామూలుగా ఉన్న కళ్ళజోడులో— ఆమె చూస్తుండగానే రెండు కళ్ళు.... తననే తీక్షణంగా వాడిగా... వేడిగా చూస్తూ...

రెండు చేతులు గుండెలమీద వేసుకుని గోడకు అతుక్కుపోయి చూస్తోంది మధుమతి.

కళ్ళు రెండూ రెప్పలు వేశాయి. ఆ కళ్ళ నుంచి... రక్తం కారుతూ... టేబుల్‌మీదగా జారి నేలమీద ధారగా పడసాగింది.

నో... తనీగదిలో ఉండకూడదు...వెళ్ళిపోవాలి... తక్షణం వెళ్ళిపోవాలి... గుమ్మం వేపు వేగంగా కదిలి తలుపు తీయబోతున్న మధుమతి—

"అ..మ్మా...మ..ధూ..."

ఎక్కడో... పాతాళం నుంచి తనను ఎవరో పిలుస్తున్నట్టనిపించి... భయంతో వెనక్కి తిరిగి చూసింది.

సరిగ్గా టేబుల్ (్రపక్కగా... ఫ్లోరింగ్ ఓ అడుగు మేర కదుల్తోంది. గొంతు తడారిపోతుండగా... ఎండిపోయిన పెదవులను తడిచేసుకుంటూ చూస్తోంది మధుమతి.. ఆమె చూస్తుండగానే... అడుగు మేర నేలకదిలి...పెచ్చులూడుతూ... దుమ్మురేగి.. గదంతా వ్యాపిస్తుంటే... అచేతనంగా చూస్తోంది..

నేలలోంచి... యాభై సంవత్సరాల వ్యక్తి తల పైకొచ్చి ఆమెని చూసి నవ్వింది!!

రెండేళ్ళ (్రకితం హార్ట్‌ఎటాక్‌తో చనిపోయిన తన తం(్రడి తల అది.

దుమ్ముతోనిండి— తననే చూసి నవ్వుతూ... తన వేపు రమ్మన్నట్టు తల ఊపుతూ...

అంతే— ఆమె క్షణంలో తలుపు తెరిచి బయటకు రాబోతుండగా... బాల్కనీలో కూర్చున్న కాళి అన్నాడు.

"అయిపోయిందా శివానీ—"

శివానీ మాట్లాడలేదు. కాళి ఆమెనే చూస్తున్నాడు. శివాని దక్షిణ దిక్కువేపు చేతులు చాచి... దీక్షగా అటువేపు చూస్తూ... తనలో తాను గొణుక్కుంటోంది.

ఆమె నగ్నంగా ఉంది... పొడవైన ఆమె కురులు నడుముదాటి వేలాడుతున్నాయి.

ఆమె వక్షోజాల్లోంచి రక్తం (్రసవిస్తోంది.

క్షణాలు గడుస్తున్నాయి. ఆమె ఓ క్షణం కళ్ళుమూసుకుని తెరిచి— నెమ్మదిగా కాళివేపు తిరిగింది. అతనామెను చూశాడు.

ఎంతో అలసిపోయిన దానిలా కనిపించింది. విస్కీ గ్లాసు అందించాడు.

ఆమె అందుకుని ఓ గుటకలో అంతా తాగేసి గ్లాసు బాల్కనీ మీదకు విసిరేసి— అతడిని చూసి నవ్వింది.

"సక్సెసా?" ఆతృతగా అడిగాడు.

"నువ్వేచూడు" అందామె.

కాళి ఉద్విగ్నతతో బాల్కనీ చివరికెళ్ళి దక్షిణదిక్కుగా చూశాడు. ఆకాశం మెరుస్తోంది. అదికాదు అతను చూస్తోంది.


68వ పేజీ చూడండి



## కారణం

'(్రశీ)దేవి ఎందుకు నెంబర్ వన్ పొజిషన్‌కి దూరమయ్యింది?' అని అనిల్ కపూర్‌ని అడిగితే అతను ఒకటే సమాధానం చెప్తాడు. "ఆమె పొంతోషికం! నిజమే గొప్ప టాలెంటున్న నటి కావొచ్చు— కానీ (్రపొడ్యూసర్లందరితో మా రెమ్యూనరేషన్ విషయంలో నిక్కచ్చిగా వుండి, డిమాండ్ చేసేసరికి, వాళ్ళ మనస్సు విరిగిపోయుంటుంది. ఆమెకి సినిమాలు తగ్గుంటాయ్" అంటున్నాడు.

—శెమిని



17వ పేజీ తరువాయి

అప్పటివరకూ కాలుతున్న శవం... నెమ్మదిగా లేచి... కాలుతూ... పొగలు చిమ్ముకుంటూ... నెమ్మదిగా ఆ భవనంవేపు రాసాగింది.

"ఫెంటాస్టిక్ శివానీ...సాధించాం...సక్సెస్" ఆనందం ఉత్సాహం— ఒకేసారి ముప్పిరిగొనగా ఆమెను కౌగలించుకుని అరిచాడు కాళీ.

ఆమె అతన్ని విడిపించుకుని— అతని చేయి పట్టుకుని హాల్లోకి నడిచింది. అక్కడ హాల్లో కుడివేపు గుమ్మం ముందు స్పృహతప్పి పడుంది మధుమతి. ఇద్దరూ నవ్వుకున్నారు.

"ఇంకాలస్యం దేనికి— ముహూర్తం మించిపోతోంది" అన్నాడు కాళి.

శివాని టీపాయ్ మీదున్న రెండు కత్తులు తీసుకుని— ఒకటి అతనికి అందించి— తనొకటి తీసుకుని — నెమ్మదిగా మధుమతి వేపు నడిచింది. అచేతనంగా పడున్న ఆమెను చూసి— ఆమె ప్రక్కనే కూర్చుని— ఆమె జాకెట్ హుక్స్ విప్పి— బ్రాతీసి— కాళివేపు చూసింది.

అప్పటికే అతను నగ్నంగా ఉన్నాడు. శివాని నెమ్మదిగా...చాలా నెమ్మదిగా వంగి ఆమె స్తనాగ్రాన్ని కొరికింది... మధుమతి న...వ్వు...తోం...ది!

తృప్తిగా ఆమెను చూసి... లేచి కాళి కెదురుగా నిల్చుంది. కాళి కత్తిపిడిని పిడికిలితో బిగించి నవ్వాడు.

"సాధించాం శివానీ... ఇన్నేళ్ళ మన తపస్సు ఫలించింది... మనకో వారసురాలు దొరికింది. మన జన్మధన్యమైంది. కమాన్ డియర్...కమాన్...ఇపే" అన్నాడు.

శివాని కత్తిని గట్టిగా పట్టుకుని ఓ అడుగు ముందుకేసింది.

** ** **



అమర ప్రేమ

ఎప్పటికప్పుడు 'నేను అమితాబ్‌ని పూర్తిగా మర్చిపోతున్నాను'— అని డిక్లేర్ చేస్తూనే వుంటుంది రేఖ! ఆమెలో మానసిక పరిపక్వత వల్ల ఆ ఆరాధన, ఆ పిచ్చి మంచి బయటపడుండొచ్చు అని అందరూ అనుకుంటున్న తరుణంలో— ఆమె మెమెంటోల మధ్యనున్న అమితాబ్ బచ్చన్ ఫోటోగ్రాఫ్ ప్రక్కన నిలబడి తాజాగా ఫోటో దిగిందట! "మాది కేవలం ప్రొఫెషనల్ ఫ్రెండ్‌షిప్పే" అని ఎవర్నినమ్మించాలని చూస్తోందామె?

ఎన్నేళ్ళు గడిచినా ఆ ప్రేమ అమరమేనా?

—జెమిని

"అవును సర్... నా ఉద్దేశం అదే— కాళీ ప్రసాద్‌కు ఇంటర్నేషనల్ లెవెల్లో హారర్ చిత్రాల దర్శకుడిగా మంచి పేరుంది. తెలుగు చిత్రాన్ని హాలీవుడ్ స్థాయిలో నిర్మించి— హాలీవుడ్‌లో భారతీయ సినిమాకు ఓ గుర్తింపును తీసుకొచ్చాడు. అతనికి పోటీగా అలాంటి చిత్రాలను తీయాలని ఎందరో ప్రయత్నించి విఫలమయ్యారు.. దాదాపు పదేళ్ళుగా హారర్ చిత్రాలు నిర్మిస్తూ విజయం సాధించిన కాళీ ప్రసాద్‌కు అతని భార్య శివానీ కుడిభుజం లాంటిదని అందరికీ తెలుసు..." అన్నాడు పోలీస్ కమీషనర్.

"అవును... చాలా పత్రికల్లో వారి గురించి చదివాను." అన్నాడు డిజిపి.

"కానీ.... ఇక్కడే గొప్ప ట్రాజెడీ జరిగిపోయింది. హారర్ చిత్రాలను నిర్మించి... ఇరవై నాలుగు గంటలూ అవే ఆలోచనల్లో ఉన్న ఆ దంపతులిద్దరూ మేనియాక్‌లయ్యారు. తమ ఇంటినీ... ఫర్నిచర్నీ... హారర్ సినిమా సెట్టింగ్స్‌లా మలుచుకున్నారు. సెట్స్‌లో సృష్టించే భయానకమైన వాతావరణాన్ని ఇంట్లోనే సృష్టించుకున్నారు.


సైకలాజికల్‌గా వారిద్దరూ పెర్వర్టెడ్... ఆ సంగతి జనానికే కాదు వారికీ తెలీదు. అందుకే తమ చిత్రాల్లో క్లయిమాక్స్ సన్నివేశం లాంటిది సృష్టించుకుని... ఇద్దరూ ఒకర్నొకరు పొడుచుకుని చనిపోయారు..." అన్నాడు కమీషనర్.

"అదే నిజమైతే మధుమతి అక్కడికెందుకు వెళ్ళింది?" అడిగాడు డిజిపి.

కమీషనర్ నవ్వి అన్నాడు—

"కాళీప్రసాద్ చిత్రాల్లో ఒక్కదానిలో నటిస్తే చాలు. సూపర్ స్టార్ అయిపోతారన్న నమ్మకం చాలామంది అమ్మాయిలకు ఉంది. అందుకే మధుమతి స్క్రీన్ టెస్ట్ కోసం అక్కడికి వెళ్ళింది. తమ తదుపరి చిత్రంలో ఆమెకు అవకాశమిస్తామని చెప్పారట. వారి మాటలు నమ్మిన మధుమతి వారి పర్వర్షన్‌కు ఎఫెక్ట్ అయింది..."

"ఇప్పుడు మధుమతి పరిస్థితెలా ఉంది?" అడిగాడు డిజిపి.




"ఇంకో నాలుగు రోజుల్లో షివిల్‌బి ఆల్‌రైట్ సర్— జస్ట్...షాక్‌లోవుంది—" అన్నాడు కమీషనర్.

దాదాపు పది రోజులుగా కాళీప్రసాద్, శివానీల మరణవార్త ఓ సెన్సేషనయి— దేశంలో సంచలనం రేకెత్తించింది. పోలీస్ డిపార్ట్‌మెంట్ చివరకు ఆ రహస్యాన్ని ఛేదించి వారి మరణానికి కారణం కనుక్కున్నారు.

డిజిపి లేచి నిల్చుని అన్నాడు.

"వెల్‌డన్ మిస్టర్ కమీషనర్. బట్ మీరీ విషయాలేవీ బయటకు రానివ్వొద్దు. హారర్ చిత్రాల దర్శకుడిగా కలకాలం నిలిచిపోవలసిన కాళీప్రసాద్ మరణం వెనుక రహస్యం రహస్యంగానే ఉంచుదాం. భారతదేశ ఖ్యాతిని హాలీవుడ్‌దాకా పెంచిన ఆ మహోన్నతమైన కళాకారులకు ప్రేక్షకుల మనసుల్లో శాశ్వతంగా పవిత్రంగా మిగిలిపోయేలా చేద్దాం... ఓకే?!"

** ** **

"ఇంకా ఎంతసేపు అలా అద్దం ముందు కూర్చుంటావ్. అవతల షూటింగ్‌కు టైమైంది. బయల్దేరు—" విరాగ్గా మధుమతిని చూస్తూ అంది శైలజ.

మధుమతి తలదువ్వుకుంటూ ఆమెను చూసింది.

ఆఖరిసారిగా కాళీప్రసాద్ సెలక్ట్ చేసిన మధుమతికి— వారి మరణంతో మంచి పబ్లిసిటీ వచ్చి— హీరోయిన్‌గా నాలుగు చిత్రాల్లో బుక్ అయింది. ఆమె మొదటి చిత్రం సూపర్‌హిట్ అవటంతో ప్రస్తుతం ఆమె బిజీ హీరోయిన్ అయిపోయింది.

శైలజ బీరువా తెరిచి చీరె తీస్తూ వెనక్కి తిరిగింది.. మధుమతి నవ్వింది.

"ఎందుకలా నవ్వుతావ్— అయినా రెండ్రోజులుగా చూస్తున్నాను. చాలా డల్‌గా ఉంటున్నావ్. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ కూర్చుంటున్నావ్. ఇలా అయితే నీ కెరీర్ నాశనమైపోతుంది—" అంది శైలజ.

మధుమతి మాట్లాడలేదు. తల దువ్వుకుంటోంది.

శైలజ ఏదో పాటపాడుకుంటూ చీరెలు సర్దుతోంది.

రాత్రి పదిగంటల నుంచి షూటింగ్ మొదలు.

అప్పుడు సరిగ్గా తొమ్మిది గంటల నలభై అయిదు నిముషాలయింది.

మధుమతి నెమ్మదిగా లేచి నిలబడింది. ఓ క్షణం శైలజవేపు చూసింది.

అటు తిరిగి పాట హమ్ చేస్తున్న ఆమెను చూసి—

మధుమతి పెదవులు తడిచేసుకుంది. ఆమెకు తెలుసు... తన బ్రా...రక్తంతో తడిసిపోతోందని... కసి... ఆకలి... మధుమతి శైలజవైపు పైశాచికంగా చూస్తూ... నడుస్తోంది...!!